## ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం

## వ్యవసాయ వాతావరణ పరిశోధన కేంద్రం

## వ్యవసాయ పరిశోధన సంస్థ, రాజేంద్రనగర్, హైదరాబాద్.

## బులెటిన్ నెం. XXXIV/64/2023

# రాష్ట్ర రైతాంగానికి

# వాతావరణ ఆధారిత వ్యవసాయ సలహాలు

**తేది: 12.08.2023 (శనివారం) నుండి 16.08.2023 (బుధవారం) వరకు**

గ్రామీణ కృషి మౌసమ్ సేవ పథకం (GKMS Project)

భారత వాతావరణ శాఖ, న్యూఢిల్లీ.

**గత మూడు రోజుల వాతావరణం:**

గడిచిన మూడు రోజులలో రాష్ట్రంలో అక్కడక్కడ తేలికపాటి వర్షాలు కురిసాయి. పగటి ఉష్ణోగ్రతలు 29 నుండి 37 డిగ్రీల సెల్సియస్ మరియు రాత్రి ఉష్ణోగ్రతలు 22 నుండి 29 డిగ్రీల సెల్సియస్ గా నమోదయ్యాయి.

**రాబోవు ఐదు రోజుల వాతావరణం:**

హైదరాబాద్ వాతావరణ కేంద్రం వారు అందించిన సమాచారం ప్రకారం రాబోవు ఐదు రోజులలో రాష్ట్రంలో అక్కడక్కడ తేలికపాటి నుండి ఓ మోస్తరు వర్షాలు కురిసే సూచనలున్నాయి. పగటి ఉష్ణోగ్రతలు 32 నుండి 38 డిగ్రీల సెల్సియస్ మధ్య మరియు రాత్రి ఉష్ణోగ్రతలు 22 నుండి 27 డిగ్రీల సెల్సియస్ మధ్య నమోదుకావచ్చు.

## వాతావరణ ఆధారిత వ్యవసాయ సలహాలు

- వర్షాభావ పరిస్థితుల సూచనలున్నందున వర్షాధార పంటలలో తరచుగా అంతర కృషి చేసి కలుపు నివారించి నేలలో తేమను సంరక్షించుకోవాలి.

వరి

- వరి సాగు చేసే రైతులు వరిగట్లను శుభ్రంగా ఉంచుకోవాలి లేనట్లయితే గట్లమీద ఉండే కలుపు మొక్కలపైన కాండం తొలుచు పురుగు మరియు అగ్గి తెగులు కలుగచేసే కారకాలు నివసించి వరి పంటను ఆశించును.
- మూడు వారాల వయస్సు గల నారుతో వరినాట్లను సెప్టెంబర్ మొదటి వారంలోపు పూర్తి చేసుకోవాలి.
- వరి నాట్లు వేసుకునే వారం రోజుల ముందు గుంట నారుమడికి 400 గ్రా. కార్బోఫ్యూరాన్ 3జి గుళికలను ఇసుకలో కలిపి నారుమడిలో చల్లుకోవాలి.
- వరిలో పైపాటుగా రసాయన ఎరువులు దుబ్బు చేసే దశలో మరియు అంకురం తొడిగే దశలో బురద పదునులో మాత్రమే పొలంలో సమానంగా వెదజల్లి మరలా 48 గంటల తర్వాత నీరు పెట్టాలి.
- ఇప్పటి వరకు నార్లు మొదలు పెట్టని రైతులు దమ్ము చేసిన పొలాలలో స్వల్ప కాలిక వరి రకాలను ఎంపిక చేసుకొని నేరుగా విత్తనం వేదజల్లుకోవాలి.

- వరిలో దోమపోటు ఉధృతి తగ్గించుటకు ప్రతీ రెండు మీటర్లకు 20 సెం.మీ. కాలి బాటను తూర్పు పడమర దిశలలో ఏర్పాటు చేసుకోవాలి.
- వరిలో ఉల్లికోడు ఆశించే ప్రాంతాలలో నాటిన 10 నుండి 15 రోజులలో ఎకరానికి 10 కిలోల కార్బోఫ్యూరాన్ 3G లేదా 6 కిలోల ఫిప్రోనిల్ 0.3G గుళికలను పొలంలో వేసుకోవాలి.
- వరిలో పిలకలు లేదా దుబ్బు చేసే దశలో కాండంతొలుచు పురుగును గమనించినట్లయితే నివారణకు 10 కిలోల కార్బోఫ్యూరాన్ 3G లేదా 8 కిలోల కార్టాప్ హైడ్రో క్లోరైడ్ 4G లేదా 4 కిలోల క్లోరాంట్రినిలిప్రోల్ 0.4G లేదా 6 కిలోల ఫిప్రోనిల్ 0.3G గుళికలను పొలంలో వేసుకోవాలి.

**ప్రత్తి**

- వర్షాభావ పరిస్థితుల సూచనలున్నందున వర్షాధార పంటలలో తరచుగా అంతర కృషి చేసి కలుపు నివారించి నేలలో తేమను సంరక్షించుకోవాలి.
- నేలలో తగినంత తేమ ఉన్నప్పుడు ఎకరాకు 25 కిలోల యూరియా మరియు 10 కిలోల మ్యూరేట్ ఆఫ్ పోటాష్ రసాయనిక ఎరువులను పైపాటుగా 20 మరియు 40 రోజుల వయసున్న పంటకు మొక్కలకు 5 సెం.మీ. దూరంలో మరియు అంతే లోతులో వేసి మట్టితో కప్పవలెను.
- ప్రత్తిలో రసం పీల్చే పురుగులు ఆశించకుండా ముందు జాగ్రత్తగా కాండానికి మందు పూసే పద్ధతిలో మొనోక్రోటోఫాస్ + నీరు (1:4 నిష్పత్తి) మిశ్రమ ద్రావణాన్ని 30 మరియు 45 రోజుల పంట దశలో కాండం మీద పూయాలి.
- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు ప్రత్తిలో రసం పీల్చే పురుగులు ఆశించుటకు అనుకూలం. పురుగుల ఉధృతి తక్కువగా ఉన్నప్పుడు 5 మి.లీ. వేపనూనె, పురుగుల ఉధృతి ఎక్కువగా ఉన్నప్పుడు నివారణకు 1.5 గ్రా. ఎసిఫేట్ లేదా 1.6 మి.లీ. మొనోక్రోటోఫాస్ లేదా 0.2 గ్రా. ఎసిటామిప్రిడ్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

- గడ్డి జాతి మరియు వెడల్పాకు కలుపు మొక్కలను (2-3 ఆకుల దశ) నివారించడానికి 2.5 మి.లీ. క్విజలోఫాప్ ఇథైల్ + పైరిథాయోబ్యాక్ సోడియం కలుపు మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

## మొక్కజొన్న

- వర్షాభావ పరిస్థితుల సూచనలున్నందున వర్షాధార పంటలలో తరచుగా అంతర కృషి చేసి కలుపు నివారించి నేలలో తేమను సంరక్షించుకోవాలి.
- కలుపు నివారణకు విత్తే సమయంలో కలుపు మందులను వేయని రైతులు పంట విత్తిన 15-18 రోజులు లేదా కలుపు 2-4 ఆకుల దశలో 115మి.లీ. టెంబోట్రియాన్ 34.4% SC మరియు 400 గ్రా. అట్రాజిన్ కలుపు మందును పిచికారి చేసి వెడల్పాకు మరియు గడ్డి జాతి కలుపు మొక్కలను నివారించుకోవలెను.
- నేలలో తగినంత తేమ ఉన్నప్పుడు పైపాటుగా ఎకరాకు 50 కిలోల యూరియాను పంట మోకాలు ఎత్తు దశలో, 50 కిలోల యూరియా మరియు 17 కిలోల మ్యూరేట్ ఆఫ్ పోటాష్ ను పంట పూత దశలో మొక్కలకు 5 సెం.మీ. దూరంలో మరియు అంతే లోతులో వేసి మట్టితో కప్పవలెను.
- రైతులు పంటను విత్తిన 15రోజుల వ్యవధిలో కత్తెర పురుగు నివారణ చర్యలు చేపట్టాలి.
- మొక్కజొన్నలో కత్తెర పురుగు గమనించినట్లయితే, నివారణకు 0.4 మి.లీ. క్లోరంట్రానిలిప్రోల్ లేదా 0.5 మి.లీ. స్పైనటోరం మందును లీటరు నీటికి కలిపి ఆకు సుడుల లోపల తడిచేలా పిచికారి చేయాలి.
- మోకాలు ఎత్తుదశలో ఉన్న పైరులో ఒక కిలో సున్నం మరియు 9 కిలోల ఇసుకను కలిపి మొక్క సుడులలో వేసి కత్తెర పురుగును నివారించుకోవలెను .

## సోయాచిక్కుడు

- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు పంటలో పెంకు పురుగు మరియు కాండం ఈగ ఆశించుటకు అనుకూలం. ముందు జాగ్రత్తగా పురుగులు ఆశించకుండా 0.4 మి.లీ. థయోమిథాక్సాం + లాంబ్డా సైలోత్రిన్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి

చేయాలి లేదా నేలలో తగినంత తేమ ఉన్నప్పుడు 10 కిలోల కార్బోఫ్యూరాన్ 3జి గుళికలను ఎకరం పొలంలో వెద జల్లుకోవాలి.

- సోయాచిక్కుడులో పొగాకు లద్దె పురుగు నివారణకు, 1 మి.లీ. నోవల్యూరాన్ లేదా 2.5 మి.లీ. క్లోరోపైరిఫాస్ 20% EC లేదా 1.5 గ్రా. థయోడికార్బ్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- సోయచిక్కుడులో పల్లాకు తెగులు గమనించడమైనది. ఒకవేళ తెగులు కొన్ని మొక్కలకు మాత్రమే సోకినట్లయితే తెగులు సోకిన మొక్కలను పొలం నుండి పీకి కాల్చి వేయవలెను.
- ఎకరాకి 10 పసుపు రంగు జిగురు అట్టలను అమర్చి తెల్లదోమ ఉధృతిని నివారించవలెను.
- తెగులు వ్యాప్తి చెందకుండా నివారించడానికి 1.25గ్రా. డైఫెన్ థైయూరాన్ లేదా 1.5 మి.లీ. ట్రైజోఫాస్ లేదా 1.0 గ్రా ఎసిఫేట్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

## పెసర మరియు మినుము

- పెసర మరియు మినిములో పల్లాకు తెగులు గమనించడమైనది. ఒకవేళ తెగులు కొన్ని మొక్కలకు మాత్రమే సోకినట్లయితే తెగులు సోకిన మొక్కలను పొలం నుండి పీకి కాల్చి వేయవలెను.
- ఎకరాకి 10 పసుపు రంగు జిగురు అట్టలను అమర్చి తెల్లదోమ ఉధృతిని నివారించవలెను.
- పల్లాకు తెగులు ఉధృతి తక్కువగా ఉన్నప్పుడు 5 మి.లీ. వేపనూనె, తెగులు ఉధృతి పెరిగి వ్యాప్తి చెందకుండా నివారించడానికి 1.6 మి.లీ. మోనోక్రోటోఫాస్ లేదా 0.2గ్రా. ఎసిటామిప్రిడ్ లేదా 1.5గ్రా. డైఫెన్ థైయూరాన్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- కాయతొలుచు పురుగు గమనించినట్లయితే నివారణకు, 5మి.లీ. వేపనూనె లేదా 2.5మి.లీ. క్లోరోపైరిఫాస్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి. ఉధృతి అధికంగా ఉన్నప్పుడు 1.0మి.లీ. నోవల్యూరాన్ లేదా 1.6 మి.లీ. మోనోక్రోటోఫాస్

లేదా 0.2 మి.లీ. ఫ్లుబెండమైడ్ లేదా 0.3 మి.లీ. క్లోరాంట్రినిలిప్రోల్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

## కంది

- వర్షాభావ పరిస్థితుల సూచనలున్నందున వర్షాధార పంటలలో తరచుగా అంతర కృషి చేసి కలుపు నివారించి నేలలో తేమను సంరక్షించుకోవాలి.

## మిరప

- మిరప పంట నారుమళ్ళలో నారు కుళ్ళు తెగులు గమనించినట్లయితే, నివారణకు 3 గ్రా. కాపర్-ఆక్సి-క్లోరైడ్ మందును లీటరు నీటికి కలిపి వారం రోజుల వ్యవధిలో రెండు సార్లు నేల పూర్తిగా తడిచేటట్లు పిచికారి చేయాలి.
- మిరపలో కోయినోఫోర కొమ్మకుళ్ళు తెగులు ఆశించే అవకాశం ఉంది. దీని నివారణకు, 3 గ్రా. పైరాక్లోస్ట్రోబిన్ + మెటిరామ్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

## వంగ

- వంగలో రసం పీల్చే పురుగులు ఆశించకుండా ముందు జాగ్రత్తగా 5 మి.లీ. వేపనూనె లీటరు నీటికి కలిపి ప్రధాన పొలంలో పిచికారి చేయాలి.
- వంగలో కొమ్మ మరియు కాయతొలుచు పురుగు నివారణకు ఎకరానికి 10-15 లింగాకర్షక బుట్టలను అమర్చుకోవాలి. తలలను త్రుంచి 10000 పి.పి.యమ్ వేపనూనెను 3 మి.లీ. లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి. పురుగు ఉధృతి ఎక్కువగా ఉంటే 0.25 మి.లీ. ఫ్లూబెండమైడ్ లేదా 0.4 గ్రా. ఇమామెక్టిన్ బెంజోయేట్ లేదా 0.3 మి.లీ. క్లోరాంట్రినిలిప్రోల్.

**పశుపోషణ**

- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు కోళ్ళలో కొక్కెర తెగులు సోకుటకు అనుకూలం వీటి నివారణకు, టీకాలు వేయించాలి.
    - గొర్రెలలో చిటుకు మరియు PPR
    - ఆవులు మరియు గేదెలలో గొంతువాపు వ్యాధి సోకుటకు అనుకూలం వీటి నివారణకు, టీకాలు వేయించాలి.
    - గొర్రెలలో నట్టల నివారణకు డీవార్మింగ్ చేయవలెను.

ప్రధాన శాస్త్రవేత్త (అగ్రానమి)& అధిపతి

-----------------------------------------------------------------------------

ప్రకటన: ప్రధాన శాస్త్రవేత్త (అగ్రానమి)& అధిపతి, వ్యవసాయ వాతావరణ పరిశోధన కేంద్రం, వ్యవసాయ పరిశోధన సంస్థ, రాజేంద్రనగర్ ఫోన్. నెం. 9989625231

# PROFESSOR JAYASHANKAR TELANGANA STATE AGRICULTURAL UNIVERSITY

**Agro Climate Research Centre (ACRC),**
**Agricultural Research Institute, Rajendranagar, Hyderabad-30.**

**Bulletin No. XXXIV/64/2023**

# WEATHER BASED AGROMET ADVISORIES FOR TELANGANA STATE

**FROM DATE: 12.08.2023(Saturday) TO 16.08.2023 (Wednesday)**

**Grameen Krishi Mausam Seva (GKMS Project)**

## INDIA METEOROLOGICAL DEPARTMENT, NEW DELHI.

## Weather details of past 3 days:

During last three days, light rains occurred at isolated places over different parts of the State. The maximum and minimum temperatures ranged between $29^0$C to $37^0$C and $22^0$C to $29^0$C respectively.

## Forecasted weather for the next 5 days:

As per the forecast received from Meteorological Centre, Hyderabad, light to moderate rains may occur at isolated places over different parts of the state during next five days. The maximum and minimum temperatures are likely to range between $32^0$C to $38^0$C and $22^0$C to $27^0$C respectively.

## Weather based Agromet Advisories

- In view of the dry weather forecast, farmers are advised to go for Intercultivation to conserve the soil moisture and to control of weeds.

### Rice

- Farmers are advised to keep the paddy bunds clean as the weeds present on the bunds acts as a alternate host for paddy stem borer and blast.
- Farmers are advised to transplant 3 weeks old paddy seedlings of short duration varieties in the main field.
- Farmers are advised to apply the Carbofuran 3G granules @ 400 g per 100 square meters of nursery (1 Gunta) one week before pulling of the nursery.
- Farmers are advised to apply chemical fertilizers at maximum tillering stage and at panicle initiation stage as top dressing by draining out the water temporarily from the field and let the water 48 hours after application.
- Farmers who have not sown the nurseries are advised to go for direct sowing of paddy under puddled conditions (wet DSR) using short duration rice varieties.
- Farmers are advised to form alleyways (20 cm width) in East West direction at two meters interval to reduce incidence of BPH.
- Farmers are advised to apply Carbofuran 3G granules @ 10kg or Fipronil 0.3 G @ 6 kg per acre within 10 to 15 days after transplanting as preventive measure against Gall Midge.
- Farmers are advised to apply Carbofuran 3G @ 10 kg or Cartap Hydro Chloride 4G @ 8 kg or Chlorantriniliprole 0.4G @ 4 kg or Fipronil 0.3G @ 6 kg per acre at tillering stage (15 days after transplanting) as a preventive measure against Stem Borer.

### Cotton

- In view of the dry weather forecast, farmers are advised to go for Intercultivation to conserve the soil moisture and to control of weeds.
- Farmers are advised to apply 25 kg urea and 10 kg Muriate of Potash per acre as top dressing at 20 and 40 days after sowing of Cotton crop under moist conditions, by pocketing method at 05 cm away from the plants.
- As a prophylactic measure advised to go for stem application of Monocrotophos + Water at 30 and 45 days after sowing in the ratio of 1:4.
- Prevailing weather conditions are congenial for the incidence of sucking pests. If incidence is very low advised to go for spraying of Neem oil @ 5 ml. If incidence is severe spray Acephate @ 1.5 g or Monocrotophos @ 1.6 ml or Acetamiprid @ 0.2 g per liter of water.

- Control both grassy and broad leaved weeds (2-3 leaf stage) by spraying Quizalo-Fop-Ethyl + Pyrithiobac Sodium @ 2.5 ml per liter of water as post emergence herbicide.

**Maize**

- In view of the dry weather forecast, farmers are advised to go for Intercultivation to conserve the soil moisture and to control of weeds.
- If pre emergence herbicide is not applied to control the weeds, spray Tembotrione 34.4% SC @ 115 ml + Atrazine @ 400g per acre as post emergence herbicide to control grassy and broad leaved weeds (2-3 leaf stage).
- Farmers are advised to apply top dressing of 50 kg Urea at knee high stage and 50kg Urea + 17 kg Muriate of Potash per acre as top dressing at tasseling stage under moist conditions in maize crop by pocketing method.
- Advised to take control measures against Fall Army Worm within 15 days after sowing.
- If incidence of Fall Army Worm in maize is observed, to control spray Chlorantriniliprole @ 0.4 ml or Spinotorum @ 0.5 ml per liter of water inside the whorls.
- Farmers are advised to apply mixture of *Sunnam* (Calcium) + Sand (1:9 ratio) in the whorls of maize plant at knee high stage to control the Fall Army Worm.

**Soybean**

- Prevailing weather conditions are favorable for incidence of Stem Girdler and Stem Fly. As prophylactic measure to avoid the incidence, spray Thiamethoxam + Lambda-Cyhalothrin @ 0.4ml per liter or broad cast Carbofuran 3G granules @ 10kg per acre.
- To control Spodoptera in Soybean, advised to spray Novaluron @ 1 ml or Chlorpyriphos @ 2.5 ml or Thiodicarb @ 1.5g per liter of water.
- Incidence of Yellow Vein Mosaic Virus is noticed. If few plants affected then advised to up root the affected plants.
- Further advised to install 10 yellow sticky traps per acre on community basis.
- To control further spread advised to spray Diafenthiuron @ 1.25 g or Triazophos @ 1.5 ml or Acephate @ 1.0 g per litre of water to control the insect vector.

**Greengram and Blackgram**

- Incidence of Yellow Vein Mosaic Virus is noticed. If few plants affected then advised to up root the affected plants.
- Further advised to install 10 yellow sticky traps per acre.
- Initially advised to spray Neem oil @ 5ml per liter of water.
- To control further spread advised to spray Monocrotophos @ 1.6 ml or Acetamiprid @ 0.2 g or Diafenthiuron @ 1.5 g per litre of water to control the insect vector.
- If incidence of Borers is noticed, initially advised to spray Neem oil @ 5ml or Chlorpyriphos @ 2.5 ml per liter of water. If incidence is severe advised to go for application of Novaluron @ 1.0 ml or Monocrotophos @ 1.6 ml or Flubendiamide @ 0.2ml or Chlorantriniliprole @ 0.3 ml per liter of water.

**Redgram**

- In view of the dry weather forecast, farmers are advised to go for Intercultivation for control of weeds, it also conserves the soil moisture in redgram crop.

## Chilli

- If incidence of Damping off is noticed in Chilli nurseries, drench nursery bed with Copper-Oxy-Chloride @ 3 g per liter of water twice at 5-7 days interval.
- Prevailing weather conditions are congenial for the incidence of Coneophora stem rot in Chillies. To control, spray Pyraclostrobin + Metiram @ 3 g per liter of water.

## Brinjal

- As a prophylactic measure to control sucking pests advised to go for spraying of Neem oil @ 5 ml per liter of water in the main field.
- To control shoot and fruit borer install 08-10 pheromone traps per acre followed by spraying of Neem Oil 10000 PPM @ 3 ml per liter of water as prevent measure. Pinching of shoot tips is also advised. If incidence is more spray Flubendiamide @ 0.25 ml or Emamectin Benzoate @ 0.4 g.

## Livestock

- Prevailing weather conditions are congenial for the occurrence of
  - Ranikhet disease in poultry, ET and PPR in Sheep
  - Hemorrhagic Septicemia, Foot and mouth disease in cattle and Buffaloes. To prevent the diseases, vaccinate the animals
  - Deworming in Sheep

**Principal Scientist (Agro) & Head**
**Agro Climate Research Centre (ACRC),**
**PJTSAU, Rajendranagar, Hyd-30.**